1. The distance between two cities A and B is 715 km. A person P drives car from A to B with a speed of 55 kmph and returns from B to A with a certain speed. If the average speed is $59\frac{7}{12}$ kmph, then what is the speed of P in returning from B to A ?

రెండు నగరాలు A మరియు B ల మధ్య దూరం 715 కి.మీ. ఒక వ్యక్తి P కారును A నుండి B కు గంటకు 55 కి.మీ. వేగంతో నడిపి చేరుకొనెను. ఆపై కొంత వేగంతో తిరుగు ప్రయాణమై B నుండి A కు చేరుకొనెను. అతని సగటు వేగం గంటకు $59\frac{7}{12}$ కి.మీ. అయితే P, B నుండి A కు తిరుగు ప్రయాణంలో వేగం (గంటకు కి.మీ.లలో) ఎంత ?

(1) 60 kmph (2) 65 kmph (3) 70 kmph (4) 75 kmph

2. Three persons P, Q and R invest ₹ 15,00,000 in a Business. Q invests ₹ 50,000 more than P, R invests ₹ 50,000 less than P. In the year end profit of ₹ 3,60,000, what is the share of Q (in lakhs of rupees) ?

ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R లు ఒక వ్యాపారంలో ₹ 15,00,000 లను పెట్టుబడిగా పెట్టిరి. P కన్న ₹ 50,000 ఎక్కువగా Q పెట్టుబడి పెట్టగా, P కన్న ₹ 50,000 తక్కువగా R పెట్టుబడిగా పెట్టెను. సంవత్సరాంత లాభం ₹ 3,60,000 లలో Q యొక్క వాటా (రూ. లక్షలలో) ఎంత ?

(1) 1.2 (2) 1.4 (3) 1.36 (4) 1.32

3. In a purse there are ₹ 10, ₹ 20 and ₹ 100 currency notes in the ratio 5 : 3 : 2. If 10 rupee and 20 rupee notes add up to ₹ 5,500, then what is the total amount (in rupees) available in the purse ?

ఒక పర్సులో ₹ 10, ₹ 20 మరియు ₹ 100 కరెన్సీ నోట్లు 5 : 3 : 2 నిష్పత్తిలో ఉన్నాయి. ₹ 10 మరియు ₹ 20 నోట్ల విలువ మొత్తం ₹ 5,500 అయితే, ఆ పర్సులోని మొత్తం సొమ్ము (రూపాయలలో) :

(1) 15,000 (2) 15,500 (3) 15,750 (4) 16,000

4. In a running race of 1000 meters, B is given a head start of A by 55 meters. But the person A wins the race while the person B is still 45 meters behind. If both of them start running at the same time, then what is the ratio of speed of A to B ?

1000 మీ. పరుగు పందెంలో A కన్న 55 మీ. B ను ముందు పరుగెత్తనిచ్చారు. కాని B ఇంకా 45 మీటర్లు వెనుక ఉండగానే పరుగు పందెంలో A విజయం సాధించాడు. ఇద్దరూ ఒకే సమయాన పరుగు ప్రారంభించినచో A యొక్క వేగానికి, B యొక్క వేగానికి గల నిష్పత్తి :

(1) 10 : 1 (2) 11 : 10 (3) 15 : 13 (4) 10 : 9

5. Three persons P, Q and R agree to complete a job. P and Q together can complete $\frac{1}{3}$rd of the job in a single day while R alone can finish the job in 12 days. What part of the job will be completed in a day if all the three work together ?

ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R లు ఒక పనిని పూర్తి చేయుటకు ఒప్పుకున్నారు. ఒక రోజులో P, Q లు ఇద్దరూ కలిసి ఆ పనిలో $\frac{1}{3}$ వ భాగాన్ని పూర్తి చేయగలరు కాగా R ఒక్కడే ఆ పనిని 12 రోజులలో పూర్తి చేయగలడు. అందరూ కలిసి పని చేస్తే ఒక రోజులో ఆ పనిలో ఎంత భాగం పూర్తి చేయగలరు ?

(1) $\frac{1}{2}$ (2) $\frac{5}{12}$ (3) $\frac{2}{3}$ (4) $\frac{3}{4}$

---

6. Two pipes P and Q can fill an empty tank in 32 minutes and 48 minutes respectively. Both the pipes start filling the empty tank and after some time pipe P is closed. If the tank is filled in 30 minutes, then the pipe P run for :

(1) 10 minutes (2) 15 minutes (3) 14 minutes (4) 12 minutes

రెండు పైపులు P మరియు Q లు ఒక ఖాళీ తొట్టిని వరుసగా 32 నిమిషాలు మరియు 48 నిమిషాలలో నింపగలవు. రెండు పైపులు ఒకేసారి ఖాళీ తొట్టిని నింపడం ప్రారంభించిన కొంత సమయం తరువాత P ని మూసివేసిరి. తొట్టి 30 నిమిషాలలో నిండితే, పైపు P ను ఎంతసేపు నడిపిరి ?

(1) 10 నిమిషాలు (2) 15 నిమిషాలు (3) 14 నిమిషాలు (4) 12 నిమిషాలు

---

7. Ages of two persons P and Q are connected as follows : The present age of Q is six years more than the present age of P. Twenty years ago ages Q to P were in the ratio 8 : 5. Then the sum of their present ages (in years) is :

P మరియు Q అనే ఇద్దరు వ్యక్తుల వయస్సుల మధ్య సంబంధం క్రింది విధంగా ఉంది : Q యొక్క ప్రస్తుత వయస్సు P యొక్క ప్రస్తుత వయస్సు కన్న ఆరు సంవత్సరాలు ఎక్కువ. 20 సంవత్సరాల క్రితం Q, P ల వయస్సుల నిష్పత్తి 8 : 5 గా ఉండెను. అపుడు వారి ప్రస్తుత వయస్సుల మొత్తం (సంవత్సరాలలో) ఎంత ?

(1) 66 (2) 46 (3) 44 (4) 56

---

8. Two persons P and Q simultaneously leave places A and B respectively, which are at a distance 48 km apart, towards each other. The speed of P is 4 kmph higher than Q and arrives at B one hour before Q reaches A. How many kilometers does P travel in an hour ?

48 కి.మీ. ఎడంగా గల A మరియు B అనే రెండు ప్రదేశాల నుండి వరుసగా ఇద్దరు వ్యక్తులు P మరియు Q లు ఎదురెదురుగా బయలుదేరినారు. Q కన్న P యొక్క వేగం గంటకు 4 కి.మీ. ఎక్కువ కావడమే కాక, Q అనునతడు A ను చేరుకునే కంటే గంట ముందుగానే P అనునతడు B కు చేరుకొనెను. ఒక గంటలో P ఎన్ని కి.మీ. ప్రయాణం చేయగలరు ?

(1) 15 (2) 14 (3) 16 (4) 18

---

9. A person P sells an article at ₹ 15 less than the marked price and P receives 15% of its selling price as commission. If another person Q, sells an article having same marked price at ₹ 20 less than its marked price, Q receives 20% as commission on selling price. If P and Q receive the same amount as commission, what is the marked price of the article ( in rupees) ?

P అనే ఒక వ్యక్తి ఒక వస్తువును దాని ప్రకటిత వెలపై ₹ 15 తక్కువగా అమ్మగా దాని అమ్మకం వెలపై 15% కమీషనుగా పొందెను. మరొక వ్యక్తి Q అదే ప్రకటిత వెలగల వస్తువును దాని ప్రకటిత వెల కన్న ₹ 20 తక్కువగా అమ్మటం వల్ల దాని అమ్మకం వెలపై 20% కమీషనుగా పొందెను. P మరియు Q లు ఇద్దరూ ఒకే మొత్తాన్ని కమీషనుగా పొందినచో, ఆ వస్తువు ప్రకటిత వెల (రూపాయలలో) ఎంత ?

(1) 60 (2) 45 (3) 40 (4) 35

---

10. Two persons P and Q agreed to complete a work in 25 days for a certain amount. The ratio of their work efficiencies is 4 : 3. If only one of them work on any given day and the ratio in their earnings is 3 : 4, then the number of days P worked is :

ఇద్దరు వ్యక్తులు P మరియు Q లు ఒక పనిని కొంత మొత్తానికి 25 రోజులలో పూర్తి చేయడానికి ఒప్పుకున్నారు. వారి పనితనముల నిష్పత్తి 4 : 3. ఏ రోజైనా వారిలో ఒక్కరు మాత్రమే పని చేసి, వారి సంపాదనల వాటాల నిష్పత్తి 3 : 4 అయితే, P పని చేసిన రోజుల సంఖ్య :

(1) 16 (2) 9 (3) 12 (4) 13

---

11. A sum of ₹ 13,320 is distributed among three persons P, Q and R wrongly in the ratio 4 : 5 : 6 instead of distributing in the correct ratio $\frac{1}{4}:\frac{1}{5}:\frac{1}{6}$. Then P loses by :

₹ 13,320 లను ముగ్గురు వ్యక్తులైన P, Q మరియు R లకు 4 : 5 : 6 నిష్పత్తిలో తప్పుగా పంచడం జరిగింది. పంచాల్సిన సరైన నిష్పత్తి $\frac{1}{4}:\frac{1}{5}:\frac{1}{6}$ అయితే P నష్ట పోయినదెంత ?

(1) ₹ 1,848 (2) ₹ 1,850 (3) ₹ 1,900 (4) ₹ 1,948

---

12. In how many years, the simple interest on a sum at the rate 10% per annum equals the sum ?

10% వార్షిక వడ్డీ రేటుతో ఎన్ని సంవత్సరాలలో కొంత సొమ్ముపై బారువడ్డీ అనేది ఆ సొమ్ముకు సమానం అవుతుంది ?

(1) 10 (2) 11 (3) 12 (4) 15

---

13. The ratio of times taken by three persons in travelling a fixed distance by bicycles is 20 : 15 : 12. Then what is the ratio of their speeds ?

ముగ్గురు వ్యక్తులు సైకిళ్ళపై ఒక నిర్దిష్ట దూరాన్ని ప్రయాణించుటలో తీసుకున్న సమయముల నిష్పత్తి 20 : 15 : 12. అపుడు వారి వేగాల నిష్పత్తి ఎంత ?

(1) 2 : 3 : 4 (2) 3 : 4 : 5 (3) 5 : 6 : 7 (4) 6 : 7 : 8

---

14. In completing a job, three persons P, Q and R have their efficiencies as follows : In two days P can complete $\frac{1}{3}$rd of the job; in one day Q can complete $\frac{3}{5}$th of the job while R can complete $\frac{7}{10}$th of the work in three days. If all the three start working together, in how many days the job can be completed ?

ఒక పనిని పూర్తి చేయుటలో ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R ల పనితనములు క్రింది విధంగా ఉన్నాయి : రెండు రోజులలో P, $\frac{1}{3}$ వంతు పనిని పూర్తి చేయగలరు. ఒక రోజులో Q, $\frac{3}{5}$ వ వంతు పనిని పూర్తి చేయగలరు కాగా పనిలో $\frac{7}{10}$ వ వంతు భాగాన్ని R మూడు రోజుల్లో పూర్తి చేయగలరు. ముగ్గురూ కలిసి పనిని ప్రారంభిస్తే, ఎన్ని రోజులలో పూర్తి చేయగలరు ?

(1) 1 (2) 2 (3) $1\frac{1}{2}$ (4) 3

---

15. A bag contains 10 red balls and 16 white balls of identical size. Two balls are selected at random from the bag. What is the probability that none of them is a white ball ?

ఒక సంచీలో ఒకే విధమైన పరిమాణం గల 10 ఎర్ర బంతులు, 16 తెల్లని బంతులు కలవు. రెండు బంతులను ఆ సంచీ నుంచి యాదృచ్ఛికంగా ఎన్నుకొనిరి. వాటిలో ఏదీ తెల్లనిది కాకుండుటకు సంభావ్యత ఎంత ?

(1) $\frac{2}{13}$ (2) $\frac{9}{65}$ (3) $\frac{4}{13}$ (4) $\frac{1}{5}$

---

16. A person P drives car 5 kmph faster than another person Q. Two places A and B are 450 km apart. Both start from A at the same time and Q reaches B one hour late than P. What is the distance (in kilometers) travelled by Q in one hour ?

P అనే వ్యక్తి మరొక వ్యక్తి Q కన్న కారును గంటకు 5 కి.మీ. ఎక్కువ వేగంగా నడపగలడు. A మరియు B అనే రెండు ప్రదేశాల మధ్య దూరం 450 కి.మీ. ఇద్దరూ A నుండి ఒకేసారి ఒకే సమయాన బయలుదేరగా, P కన్న ఒక గంట ఆలస్యంగా Q అనే వ్యక్తి B ను చేరెను. ఒక గంటలో Q ప్రయాణించిన దూరం (కి.మీ.లలో) ఎంత ?

(1) 45 (2) 50 (3) 55 (4) 40

---

17. A sum is invested in such a way that it gets compounded yearly. First year rate of interest is 4%, second year 6% while third year 8%. If the compound interest earned for three years is ₹ 59,560, then what is the sum (in rupees) invested ?

వార్షిక చక్రవడ్డీతో కొంత మొత్తాన్ని మదుపు చేసిరి. మొదటి సంవత్సరం వడ్డీ రేటు 4%, రెండో సంవత్సరం 6% కాగా మూడో సంవత్సరం 8%. ఈ మూడు సంవత్సరాలకు లభించిన మొత్తం చక్రవడ్డీ ₹ 59,560, అయితే మదుపు చేసిన మొత్తం (రూపాయిలలో) ఎంత ?

(1) 3,12,000 (2) 3,12,500 (3) 6,25,000 (4) 3,22,500

18. The compound interest earned on a sum of ₹ 46,875 at the end of 3 years at the rate of interest 8% per annum is :

8% వార్షిక చక్రవడ్డీ రేటుతో 3 సంవత్సరాలకు ₹ 46,875 సొమ్ముపై లభించే చక్రవడ్డీ :

(1) 12,174 (2) 12,175 (3) 12,180 (4) 12,185

19. If a person P's salary is 40% more than that of another person Q, then Q's salary is less than P by :

ఒక వ్యక్తి P యొక్క వేతనం, మరొక వ్యక్తి Q కన్న 40% ఎక్కువ అయితే P కన్న Q యొక్క వేతనం ఎంత తక్కువ ?

(1) $28\frac{4}{7}\%$ (2) $26\frac{4}{7}\%$ (3) $25\frac{4}{7}\%$ (4) $29\frac{4}{9}\%$

20. A pair of six faced unbiased dice are rolled. What is the probability of getting the sum of the numbers appeared on the two dice is either 4 or 6 ?

ఆరు ముఖాలు గల రెండు నిష్పాక్షిక పాచికలను దొర్లించిరి. వాటిపై వచ్చిన అంకెల మొత్తం 4 లేదా 6 వచ్చే సంభావ్యత ఎంత ?

(1) $\frac{1}{2}$ (2) $\frac{1}{3}$ (3) $\frac{2}{9}$ (4) $\frac{4}{9}$

21. Two persons P and Q sell same articles having same marked price which are on clearance sale. By selling for ₹ 250 less than marked price of the article P gets 6% as commission on selling price, while Q gets 5% as the commission on selling price which he sells it for ₹ 500 less than its marked price. If P receives double the commission of Q, then Q sold the article for rupees :

క్లియరెన్స్ సేల్‌లో ఇద్దరు వ్యక్తులు P మరియు Q లు ఒకే ప్రకటిత ధర గల ఒకే రకం వస్తువులను అమ్ముతారు. P ఒక వస్తువును దాని ప్రకటిత వెల కన్న ₹ 250 తక్కువగా అమ్మటం వల్ల దాని అమ్మకం వెలపై 6% కమీషను పొందుతాడు కాగా అదే వస్తువును Q దాని ప్రకటిత వెల కన్న ₹ 500 తక్కువగా అమ్మటం వల్ల దాని అమ్మకం వెలపై 5% కమీషను పొందుతాడు. P పొందే కమీషను మొత్తం Q కన్న రెండింతలు అయితే ఆ వస్తువును Q అమ్మిన ధర (రూపాయలలో) :

(1) 875 (2) 375 (3) 675 (4) 700

H

22. In a company, the ratio of number of male employees to the number of female employees is 5 : 7. The number of female employees exceed that of male employees by 100. Then what is the total number of employees in the company ?

ఒక కంపెనీలోని పురుష ఉద్యోగుల సంఖ్యకు, మహిళా ఉద్యోగుల సంఖ్యకు గల నిష్పత్తి 5 : 7. పురుష ఉద్యోగుల సంఖ్య కన్న మహిళా ఉద్యోగుల సంఖ్య 100 ఎక్కువ. అపుడు ఆ కంపెనీలోని మొత్తం ఉద్యోగుల సంఖ్య ఎంత ?

(1) 630 (2) 550 (3) 650 (4) 600

---

23. The difference between compound interest and simple interest on a sum for two years at the rate of interest 8% per annum is ₹ 1,200. Then the sum (in rupees) is :

కొంత సొమ్ముపై 8% వార్షిక వడ్డీ రేటుతో రెండు సంవత్సరాలకు చక్రవడ్డీ, బారు వడ్డీల భేదం ₹ 1,200. అయితే ఆ సొమ్ము (రూపాయలలో) :

(1) ₹ 1,87,500 (2) ₹ 3,75,000 (3) ₹ 93,750 (4) ₹ 2,07,500

---

24. The ages of four persons P, Q, R and S are connected as follows : Q is four years older than P, R is four years younger than S and S is ten years older than P. Then R is older than P by how many years ?

నలుగురు వ్యక్తులు P, Q, R మరియు S ల వయస్సుల మధ్య సంబంధం క్రింది విధంగా ఉంది : P కన్న Q నాల్గు సంవత్సరాలు పెద్దవారు, S కన్న R నాల్గు సంవత్సరాలు చిన్నవారు మరియు P కన్న S పది సంవత్సరాలు పెద్దవారు. అపుడు P కన్న R ఎన్ని సంవత్సరాలు పెద్దవారు ?

(1) 8 (2) 7 (3) 5 (4) 6

---

25. A bag contains 5 white and 7 red balls of identical size. A ball is selected at random, its colour is noted and it is then returned to the bag. Now a second ball is selected at random from the bag. What is the probability that both the balls selected will be white ?

ఒక సంచీలో 5 తెల్లని మరియు 7 ఎర్రని ఒకే రకమైన పరిమాణం బంతులు కలవు. ఒక బంతిని యాదృచ్ఛికంగా తీసి దాని రంగుని గుర్తించి తిరిగి సంచీలో చేర్చి తిరిగి రెండో బంతిని యాదృచ్ఛికంగా తీసిరి. తీసిన రెండు బంతులూ తెల్లనివయ్యే సంభావ్యత ఎంత ?

(1) $\frac{25}{144}$ (2) $\frac{5}{12}$ (3) $\frac{5}{36}$ (4) $\frac{11}{72}$

---

26. 62% of a number is 24 more than half of that number. Then the sum of the digits in that number is :

ఒక సంఖ్య యొక్క 62% అనేది ఆ సంఖ్య యొక్క సగం కన్న 24 ఎక్కువ. అపుడు ఆ సంఖ్య యొక్క అంకెల మొత్తం :

(1) 4 (2) 3 (3) 2 (4) 1

---

27. One third of a number is 200% of 142. Then the sum of digits of that number is :

ఒక సంఖ్య యొక్క మూడో వంతు అనేది 142 యొక్క 200% నికి సమానం. అపుడు ఆ సంఖ్యలోని అంకెల మొత్తం :

(1) 14 (2) 15 (3) 16 (4) 17

28. Two persons P and Q enter into a partnership business. P invests ₹ 3,20,000 and keeps it only for eight months, while Q remains in the business for 6 months only. If in the year end profit Q receives $\frac{15}{31}$st part, then what is the investment made by Q (in lakhs of rupees) ?

ఇద్దరు వ్యక్తులు P, Q లు ఒక ఉమ్మడి వ్యాపారంలోకి ప్రవేశిస్తారు. ₹ 3,20,000 లను P పెట్టుబడిగా కేవలం 8 నెలల పాటు మాత్రమే ఉంచగా, Q మాత్రం కేవలం 6 నెలలు మాత్రమే ఆ వ్యాపారంలో Q కొనసాగెను. సంవత్సరాంత లాభంలో $\frac{15}{31}$వ భాగాన్ని తన వాటాగా Q పొందితే, Q పెట్టుబడిగా పెట్టిన మొత్తం సొమ్ము (లక్షల రూపాయలలో) ఎంత ?

(1) 2.7 (2) 4 (3) 3.3 (4) 3.6

29. The sum of present ages of two persons P and Q is 75 years. Ten years ago the ratio of their ages P to Q was 7 : 4. Then what is the ratio of their ages ten years hence ?

ఇద్దరు వ్యక్తులు P, Q ల ప్రస్తుత వయస్సుల మొత్తం 75 సంవత్సరాలు. పది సంవత్సరాల క్రితం P, Q ల వయస్సుల నిష్పత్తి 7 : 4 గా ఉండెను. అపుడు 10 సంవత్సరాల తరువాత వారి వయస్సుల నిష్పత్తి ఎంత ?

(1) 5 : 4 (2) 11 : 8 (3) 6 : 5 (4) 10 : 9

30. By selling an article for ₹ 20 less than its marked price, the person gets a profit of 20%. If he sells the same article for ₹ 40 less than its marked price, he gets a loss of 20%. Then what is the cost price (in Rupees) of the article ?

ఒక వ్యక్తి ఒక వస్తువును దాని ప్రకటిత ధరకన్న ₹ 20 తక్కువకు అమ్మితే 20% లాభం వస్తుంది. అదే వస్తువును అతను గనుక ₹ 40 తక్కువకు అమ్మి ఉంటే 20% నష్టం వచ్చి ఉండేది. అపుడు ఆ వస్తువు యొక్క కొన్న ధర (రూపాయలలో) ఎంత ?

(1) 50 (2) 60 (3) 75 (4) 80

31. Three persons P, Q and R are engaged to complete a task. P and Q together can finish the job in 8 days, R alone can finish the job in 8 days. If all the three start working together, then the number of days required to finish the job is :

ఒక పనిని పూర్తి చేయుటకు ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R నియమించబడ్డారు. P మరియు Q లు కలిసి ఆ పనిని 8 రోజులలో పూర్తి చేయగలరు. R ఒక్కడే ఆ పనిని 8 రోజులలో పూర్తి చేయగలరు. ముగ్గురూ కలిసి పనిని ప్రారంభిస్తే, ఆ పనిని పూర్తి చేయుటకు పట్టు రోజుల సంఖ్య :

(1) 3 (2) 4 (3) 5 (4) 2

32. The present ages of two persons P and Q are in the ratio 2 : 3. Ten years ago Q was 16 years older than P. Then the sum (in years) of the present ages P and Q is :

P మరియు Q అనే ఇద్దరు వ్యక్తుల ప్రస్తుత వయస్సుల నిష్పత్తి 2 : 3. 10 సంవత్సరాల క్రితం P కన్న Q 16 సంవత్సరాలు పెద్దవారు. అపుడు P మరియు Q ల ప్రస్తుత వయస్సుల మొత్తం (సంవత్సరాలలో) :

(1) 80 (2) 75 (3) 85 (4) 82

33. What is the probability that a randomly chosen natural number from first 100 natural numbers is a prime number ?

మొదటి 100 సహజ సంఖ్యల నుండి యాదృచ్ఛికంగా ఎన్నుకున్న ఒక సహజ సంఖ్య ప్రధాన సంఖ్య అయ్యే సంభావ్యత ఎంత ?

(1) 0.25 (2) 0.26 (3) 0.36 (4) 0.76

34. A sum ₹ 62,500 invested earns 5% compound interest for 1st year, 8% compound interest for 2nd year and 10% for 3rd year compounded annually. Then the compound interest earned for 3 years will be :

మదుపు చేసిన ₹ 62,500 పై మొదటి సంవత్సరం 5% వార్షిక చక్రవడ్డీ, రెండో సంవత్సరం 8% వార్షిక చక్రవడ్డీ, మూడో సంవత్సరం 10% వార్షిక చక్రవడ్డీ లభిస్తుంది. అయితే 3 సంవత్సరాలకు పొందే చక్రవడ్డీ :

(1) ₹ 15,462.25 (2) ₹ 15,462.75 (3) ₹ 15,462 (4) ₹ 15,462.5

35. A number is chosen at random from the natural numbers 1 to 200 both inclusive. What is the probability that it is either a multiple of 6 or a multiple of 7 but not a multiple of 42 ?

1 నుండి 200 వరకు (రెంటినీ కలిపి) గల సహజ సంఖ్యల నుండి ఒక సంఖ్యను యాదృచ్ఛికంగా ఎన్నుకొనిరి. అది 6 యొక్క గుణిజం లేదా 7 యొక్క గుణిజం అయి 42 యొక్క గుణిజం కాకుండుటకు సంభావ్యత ఎంత ?

(1) $\frac{53}{200}$ (2) $\frac{61}{100}$ (3) $\frac{3}{10}$ (4) $\frac{57}{200}$

36. Two persons P and Q get the same amount of increments. But P gets 35% of his basic pay while Q gets 20% of his basic pay as increments. Then what is the ratio of the basic pay of P to that of Q ?

P మరియు Q అనే ఇద్దరు వ్యక్తులు ఒకే మొత్తాన్ని ఇంక్రిమెంట్‌గా పొందుతారు. కాని P తన మూల వేతనంపై 35%, Q తన మూల వేతనంపై 20% ఇంక్రిమెంట్ పొందుతారు. అపుడు P యొక్క మూల వేతనానికి, Q యొక్క మూల వేతనానికి గల నిష్పత్తి ఎంత ?

(1) 7 : 8 (2) 4 : 7 (3) 9 : 10 (4) 10 : 11

37. A contractor appoints three persons P, Q and R to get some job done. The work done by P, Q and R in a day are $\frac{1}{8}$, $\frac{1}{12}$ and $\frac{1}{16}$ respectively. All the three start working together. After working for first 2 days, for some reason P quits and Q also works only for first three days and leaves. R also quits after working only for first four days. What part of the job left unfinished after all of them left the job ?

ఒక పని పూర్తి చేయుటకు ఒక కాంట్రాక్టరు ముగ్గురు వ్యక్తులు P, Q, R లను నియమించెను. ఒక రోజులో P, Q, R చేయగల పని వరుసగా $\frac{1}{8}$, $\frac{1}{12}$ మరియు $\frac{1}{16}$. ఆ ముగ్గురూ పని ప్రారంభించిరి. 2 రోజులు పని చేసాక ఏదో కారణంగా P వైదొలిగెను మరియు Q కూడా మొదటి మూడు రోజులు పని చేసాక వైదొలిగెను. R కూడా మొదటి నాలుగు రోజులు పని చేసి వదిలివేసెను. వారందరూ వదిలి వెళ్ళాక మొత్తం పనిలో ఎంత భాగం పూర్తి కాకుండా మిగిలిపోయింది ?

(1) $\frac{1}{4}$ (2) $\frac{1}{8}$ (3) $\frac{3}{8}$ (4) $\frac{5}{12}$

38. If six times a person's age 20 years ago will be same as his age 20 years hence, then what is his present age (in years) ?

20 సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి యొక్క వయస్సుకు ఆరు రెట్లు అనేది 20 సంవత్సరాల తరువాత అతని వయస్సుకు సమానం అయితే, అతని ప్రస్తుత వయస్సు (సంవత్సరాలలో) :

(1) 27 (2) 25 (3) 28 (4) 30

39. A tap can fill the empty tank in 3 hours. Due to a leak in the bottom, the tank is filled in $3\frac{1}{2}$ hours. In how many hours the full tank can be emptied by the leak ?

ఒక నల్లా ఖాళీ తొట్టిని 3 గంటలలో నింపగలదు. తొట్టి క్రింది భాగంలో లీకేజీ కారణంగా ఆ తొట్టి $3\frac{1}{2}$ గంటలలో నిండినది. ఎన్ని గంటలలో నిండుగా ఉన్న తొట్టిని లీకేజీ ఖాళీ చేయగలదు ?

(1) 19 (2) 14 (3) 21 (4) 22

H

40. The cost price of an article is ₹ 500. If the 5% discount is allowed on its marked price, the shopkeeper gets ₹ 7 more than what he would have realised by selling at a discount of 6% on its marked price. By what percent more on the cost price the shopkeeper has fixed its marked price ?

ఒక వస్తువు యొక్క కొన్న వెల ₹ 500. ఆ వస్తువు యొక్క ప్రకటిత ధర పై 6% తగ్గింపుతో అమ్మగా వచ్చే మొత్తం కన్న ఆ దుకాణదారుడికి దాని ప్రకటిత ధర పై 5% తగ్గింపుతో అమ్మితే వచ్చే మొత్తం ₹ 7 ఎక్కువ. ఆ దుకాణదారుడు దాని కొన్న ధరపై ఎంత శాతం ఎక్కువగా దాని ప్రకటిత ధరని నిర్ణయించెను ?

(1) 35% (2) 40% (3) 45% (4) 48%

---

41. Three numbers a, b, c are such that 15% of a = 20% of b = $\frac{1}{4}$th of c. Then a : b : c=

మూడు సంఖ్యలు a, b, c అనేవి a యొక్క 15% = b యొక్క 20% = c లో $\frac{1}{4}$ వంతు అయ్యేట్లుంటే, a : b : c=

(1) 20 : 15 : 9 (2) 3 : 3 : 4 (3) 3 : 4 : 16 (4) 20 : 15 : 12

---

42. Three persons P, Q and R after completing a job together earn a total of ₹ 90,000. R gets double the amount of P and Q gets the amount equal to the average of P and R. Then what is the amount (in rupees) received by Q ?

ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R లు ఒక పనిని పూర్తి చేసి ₹ 90,000 లు సంపాదించిరి. P పొందే మొత్తం కన్న R రెట్టింపు పొందుతాడు మరియు Q పొందే మొత్తం P మరియు R లు పొందే సొమ్ముల సగటుకు సమానం, అపుడు Q పొందిన మొత్తం సొమ్ము (రూపాయలలో) ఎంత ?

(1) 60,000 (2) 30,000 (3) 45,000 (4) 15,000

---

43. A person sells an article for ₹ 15 less than its marked price and receives 4% of its selling price as commission. If the person gets ₹ 150 as commission, what is the marked price of the article ?

ఒక వ్యక్తి ఒక వస్తువును దాని ప్రకటిత వెల కన్న ₹ 15 తక్కువగా అమ్మటం వల్ల దాని అమ్మకం వెలపై 4% కమీషను పొందెను. ఆ వ్యక్తి ₹ 150 కమీషనుగా పొందినచో, ఆ వస్తువు యొక్క ప్రకటిత వెల (రూపాయలలో) ఎంత ?

(1) ₹ 4,500 (2) ₹ 3,750 (3) ₹ 3,765 (4) ₹ 3,500

---

44. In a village there are 2,500 inhabitants. Out of these 45% are males of which 32% are literates. The total number of literates in the village is 28%. Then what is number of illiterate women in the village ?

ఒక గ్రామంలో 2,500 మంది నివాసముంటున్నారు. వారిలో 45% మంది మగవారు, మగవారిలో 32% మంది అక్షరాస్యులు. గ్రామంలో మొత్తం అక్షరాస్యుల సంఖ్య 28%. అపుడు గ్రామంలోని నిరక్షరాస్యులైన మహిళల సంఖ్య ఎంత ?

(1) 1033 (2) 1034 (3) 1035 (4) 1040

45. Two fair six faced dice are thrown. What is the probability that atleast one of them show up a prime ?

ఆరు ముఖాలు గల రెండు నిష్పాక్షిక పాచికలను దొర్లించిరి. వాటిలో కనీసం ఒకదానిపైన అయినా ప్రధాన సంఖ్య అగుపడుటకు సంభావ్యత ఎంత ?

(1) $\frac{7}{12}$ (2) $\frac{1}{4}$ (3) $\frac{1}{2}$ (4) $\frac{3}{4}$

46. A number p is 5 times to that of another number q. Then by what percent q is less than p ?

ఒక సంఖ్య p అనేది మరొక సంఖ్య q కు 5 రెట్లు. అపుడు p కన్న q ఎంత శాతం తక్కువ ?

(1) 90 (2) 75 (3) 60 (4) 80

47. In covering a distance of 300 km, a person P takes 5 hours more than another person Q and speed of P is 15 kmph. Then what is the distance (in km) covered by Q in 6 hours ?

300 కి.మీ. దూరాన్ని పూర్తి చేయుటలో ఒక వ్యక్తి Q కన్న మరొక వ్యక్తి P 5 గంటలు ఎక్కువ తీసుకుంటాడు మరియు P యొక్క వేగం గంటకు 15 కి.మీ. 6 గంటలలో Q ప్రయాణించగల దూరం (కి.మీ.లలో) ఎంత ?

(1) 125 (2) 136 (3) 112 (4) 120

48. There are two numbers. If the sum of square of bigger number and four times the square of smaller number is equal to the four times the product of these two numbers, then what is the ratio of smaller number to the bigger number ?

రెండు సంఖ్యలు కలవు. వాటిలోని పెద్ద సంఖ్య వర్గమును చిన్న సంఖ్య వర్గానికి నాలుగు రెట్లకు కలుపగా వచ్చే మొత్తం అనేది ఆ రెండు సంఖ్య లబ్దానికి నాలుగు రెట్లు అయితే, చిన్న సంఖ్యకు మరియు పెద్ద సంఖ్యకూ గల నిష్పత్తి ఎంత ?

(1) 3 : 5 (2) 2 : 5 (3) 2 : 3 (4) 1 : 2

H

49. Two railway stations are at a distance 96 km apart. A train P covers this distance 40 minutes faster than another train Q. The speed of P is 12 kmph higher than Q. Then the speed (in kmph) of Q is :

రెండు రైల్వే స్టేషన్ల మధ్య దూరం 96 కి.మీ. P అనే రైలు ఈ దూరాన్ని మరొక రైలు Q కన్న 40 నిమిషాలు వేగంగా పూర్తి చేయగలదు. Q కన్న P యొక్క వేగం గంటకు 12 కి.మీ. ఎక్కువ. అయితే Q యొక్క వేగం (గంటకు కి.మీ.లలో) :

(1) 42 (2) 30 (3) 48 (4) 36

---

50. Three persons P, Q and R enter into a partnership business. Q invests twice the investment of P, R invests four times the investment of P. In the year end profit of ₹ 6,30,000, what is the share (in lakhs of rupees) of Q ?

ముగ్గురు వ్యక్తులు P, Q మరియు R లు ఒక ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. P పెట్టుబడి కన్న రెండు రెట్లు Q పెట్టుబడిగా పెట్టగా, P కన్న నాల్గు రెట్లు R పెట్టుబడిగా పెట్టెను. సంవత్సరాంత లాభం ₹ 6,30,000 లలో Q యొక్క వాటా (రూ. లక్షలలో) ఎంత ?

(1) 1.5 (2) 1.7 (3) 1.8 (4) 2.1

---

51. Two persons P and Q walk around a circular park. They start at the same point in opposite direction at 7 A.M. P makes 3 rounds per hour and Q makes 4 rounds per hour. How many times do they meet each other between 7 A.M. and before 8:45 A.M. ?

ఇద్దరు వ్యక్తులు P మరియు Q లు ఒక వృత్తాకార పార్కు చుట్టూ నడుస్తారు. ఉ. 7 గంటలకు వారు ఒకేసారి ఒకే బిందువు నుండి వ్యతిరేక దిశలో నడక ప్రారంభించిరి. P గంటకు 3 రౌండ్లు, Q గంటకు 4 రౌండ్లు పూర్తి చేయగలరు. ఉ. 7 గంటలు మరియు ఉ.8:45 మధ్య వారు ఎన్నిసార్లు ఒకరినొకరు కలుసుకుంటారు ?

(1) 10 (2) 11 (3) 12 (4) 13

---

52. The difference between the compound interest and simple interest on a sum with the rate 12% p.a. for 2 years is ₹ 1,080. Then what is the sum (in rupees) ?

రెండు సంవత్సరాలకు 12% వార్షిక వడ్డీ రేటుతో కొంత మొత్తంపై లభించగల చక్రవడ్డీ, బారు వడ్డీల భేదం ₹ 1,080. అయితే ఆ మొత్తం (రూపాయలలో) ఎంత ?

(1) 1,00,000 (2) 78,000 (3) 75,000 (4) 81,000

---

In a university total enrolments in an year in four departments Engineering (E), Medicine (M), Science (S) and Arts (A) is 25200. The details are furnished in the following table.

| | % of enrolments | Ratio Boys : Girls |
|---|---|---|
| E | 25% | 3 : 2 |
| M | 18% | 4 : 5 |
| S | 21% | 10 : 11 |
| A | 36% | 2 : 1 |

Using this data answer the questions from **53** to **56**.

ఒక విశ్వవిద్యాలయంలో ఒక సంవత్సరంలో నాలుగు విభాగాలు ఇంజనీరింగ్ (E), మెడిసిన్ (M), సైన్సు (S) మరియు ఆర్ట్స్ (A)లలో నమోదైన విద్యార్థుల మొత్తం సంఖ్య 25200. ఈ వివరాలన్నీ క్రింది పట్టికలో పొందుపర్చడం జరిగింది.

| | నమోదు శాతం | నిష్పత్తి బాలురు : బాలికలు |
|---|---|---|
| E | 25% | 3 : 2 |
| M | 18% | 4 : 5 |
| S | 21% | 10 : 11 |
| A | 36% | 2 : 1 |

ఈ దత్తాంశాన్ని ఉపయోగించి **53** నుండి **56** వరకు గల ప్రశ్నలకు జవాబులనివ్వండి.

**53.** What is the ratio of number of Boys to Girls in both the departments E and M together ?

E మరియు M రెండు విభాగాలలో కలిపి మొత్తం బాలుర సంఖ్యకు బాలికల సంఖ్యకు గల నిష్పత్తి ఎంత ?

(1) 4 : 5 (2) 6 : 5 (3) 23 : 20 (4) 5 : 4

**54.** What is total number of girl students in all the departments put together ?

అన్ని విభాగాల్లో కలిపి మొత్తం ఎంతమంది బాలికలు కలరు ?

(1) 10834 (2) 10836 (3) 10838 (4) 11836

**55.** The total number of Boys in A and S is :

A మరియు S లలోని మొత్తం బాలుర సంఖ్య :

(1) 8560 (2) 8564 (3) 8568 (4) 8570

**56.** The number of girls in S more than boys in S is by :

S లోని బాలుర సంఖ్య కన్న S లోని బాలికల సంఖ్య ఎంత ఎక్కువ ?

(1) 256 (2) 255 (3) 254 (4) 252

H

A family has monthly income of ₹ 3,75,000.

Expenditure towards various heads : Food (F), Clothing (C), Travel (T), Education (E), Health (H) and Savings (S) are given in the following Pie chart. Using this information answer the questions from 57 to 60.

ఒక కుటుంబం యొక్క నెలసరి ఆదాయం ₹ 3,75,000. వివిధ పద్దులైన ఆహారం (F), దుస్తులు (C), ప్రయాణం (T), విద్య (E), ఆరోగ్యం (H) మరియు పొదుపు (S) ల క్రింద ఖర్చులను క్రింది 'పీ' చిత్రంలో పొందుపరచడమైంది. ఈ సమాచారం ఆధారంగా 57 నుండి 60 వరకు గల ప్రశ్నలకు జవాబులనివ్వండి.




57. The sectorial angle pertaining to S is :

S కు సంబంధించిన సెక్టారు కోణం :

(1) 6° (2) 18° (3) 36° (4) 24°

58. The amount allocated for T (in rupees) is :

T కు కేటాయించబడిన మొత్తం (రూపాయలలో) :

(1) 37,000 (2) 36,500 (3) 35,500 (4) 37,500

59. The sum of sectorial angles of S, H and C together is :

S, H మరియు C లకు సంబంధించిన సెక్టారులన్నింటి కోణాల మొత్తం :

(1) 108° (2) 144° (3) 160° (4) 150°

60. The amount (in rupees) allocated for both F and S together is :

F మరియు S రెంటికీ కలిపి కేటాయించిన మొత్తం (రూపాయలలో) :

(1) 1,31,250 (2) 1,31,500 (3) 1,12,500 (4) 1,50,000

61. January 1, 2026 falls on the day :

(1) Tuesday (2) Wednesday (3) Thursday (4) Friday

జనవరి 1, 2026 వచ్చే రోజు :

(1) మంగళవారం (2) బుధవారం (3) గురువారం (4) శుక్రవారం

62. A point P is $x\sqrt{2}$ distance from O along north-east direction. Another point Q is at a distance of $2x$ units from P along west direction. The point R along the south-east direction from Q is at a distance of $2x\sqrt{2}$ units. Then area of the triangle PQR is :

O నుండి P ఈశాన్య దిశలో $x\sqrt{2}$ దూరంలో ఉంది. P నుండి పడమర దిశలో $2x$ యూనిట్ల దూరంలో Q ఉంది. Q నుండి ఆగ్నేయ దిశలో $2x\sqrt{2}$ యూనిట్ల దూరంలో R ఉంది. త్రిభుజము PQR వైశాల్యం :

(1) $\frac{x^2}{2}$ (2) $x^2$ (3) $4x^2$ (4) $2x^2$

63. $\Delta ABC$ is a right angled triangle with right angle at B. If AB = 10 cm and $\Delta ABC$ has an area 120 sq.cm, then the perimeter (in cm) of the $\Delta ABC$ is :

$\Delta ABC$ అనేది B వద్ద లంబకోణం కలిగిన ఒక లంబకోణ త్రిభుజం. AB = 10 సెం.మీ అయి $\Delta ABC$ యొక్క వైశాల్యం 120 చ.సెం.మీ. అయితే, $\Delta ABC$ యొక్క చుట్టుకొలత (సెం.మీ) :

(1) 60 (2) 55 (3) 65 (4) 50

64. Which of the following years is not a leap year ?

క్రింది సంవత్సరాలలో లీపు సంవత్సరం కానిది ఏది ?

2000, 2200, 2400, 2800

(1) 2000 (2) 2400 (3) 2800 (4) 2200

65. If GCD of $3x^2+20x-7$ and $5x^2+33x-14$ is $ax+b$, then $a+b=$

$3x^2+20x-7$ మరియు $5x^2+33x-14$ ల గ.సా.భా $ax+b$ అయితే $a+b=$

(1) 2 (2) 7 (3) 8 (4) 3

66. $A+B$ means A is wife of B. $C \times D$ means C is son of D. $E-F$ means F is daughter of E. $G \div H$ means G is husband of H. Using this notation $P \div Q - R + S \times T$ gives which of the following relation ?

(1) T is brother of P

(2) R is wife of T

(3) In the family there will be more males if T is female

(4) R is daughter-in-law of T

$A+B$ అంటే B యొక్క భార్య A. $C \times D$ అంటే D యొక్క పుత్రుడు C. $E-F$ అంటే E యొక్క కూతురు F. $G \div H$ అంటే H యొక్క భర్త G. ఈ సంజ్ఞలతో $P \div Q - R + S \times T$ ఈ క్రిందివానిలో ఏ సంబంధాన్ని తెలియజేస్తుంది ?

(1) P యొక్క సోదరుడు T

(2) T యొక్క భార్య R

(3) T స్త్రీ అయితే ఆ కుటుంబంలో ఎక్కువ మంది పురుషులు ఉంటారు

(4) T యొక్క కోడలు R

---

67. $14x - 3y = 37,\ 3x + 14y = -36 \Rightarrow x - y =$

(1) 2 (2) 3 (3) 4 (4) 5

---

68. $\Delta ABC$ is a right angled triangle with right angle at the vertex C. Altitude from C meets the side AB in H. If $AC = 15$ cm, $BH = 16$ cm then the area of $\Delta ABC$ (in $cm^2$) is :

$\Delta ABC$ అనేది శీర్షం C వద్ద లంబకోణం కలిగిన ఒక లంబకోణ త్రిభుజం. C నుండి AB పైకి గీసిన ఉన్నతి H వద్ద కలుస్తున్నది. $AC = 15$ సెం.మీ., $BH = 16$ సెం.మీ. అయినపుడు $\Delta ABC$ వైశాల్యం (సెం.మీ$^2$.లలో) :

(1) 120 (2) 140 (3) 150 (4) 160

---

69. The sum of present ages of father and son is 42 years. Fourteen years hence, the ratio of father's age to son's age will be 7 : 3. Then the difference of father's age and son's age (in years) is :

తండ్రి, కొడుకుల ప్రస్తుత వయస్సుల మొత్తం 42 సంవత్సరాలు. 14 సంవత్సరాల తరువాత తండ్రి, కొడుకుల వయస్సుల నిష్పత్తి 7 : 3 కాగలదు. అపుడు తండ్రి, కొడుకుల వయస్సుల మధ్య భేదం (సంవత్సరాలలో) :

(1) 30 (2) 28 (3) 25 (4) 29

70. If LM_M_LL_LML_LMM is the given letter series with 4 missing letters, then the correct option which contains all the missing letters in the order from left to right is :

నాలుగు లోపించిన అక్షరాలతో LM_M_LL_LML_LMM అనేది దత్త అక్షరశ్రేణి అయితే, లోపించిన అక్షరాలన్నింటినీ ఎడమ నుండి కుడి వైపునకు అదే క్రమంలో కలిగియున్న సరిఅయిన ఐచ్ఛికం :

(1) MLMM (2) LLMM (3) MLLM (4) LLLM

71. The base radius of a right circular cone is same as its height and has volume $359\frac{1}{3}$ cubic units. Then its curved surface area (in sq. units) is :

ఒక క్రమ శంకువు యొక్క భూ వ్యాసార్థం అనేది దాని ఎత్తుకు సమానం మరియు దాని ఘనపరిమాణం $359\frac{1}{3}$ ఘనపు యూనిట్లు. అపుడు దాని వక్రతల వైశాల్యం (చ.యూ.లలో) :

(1) 154 (2) $154\sqrt{3}$ (3) $152\sqrt{2}$ (4) $154\sqrt{2}$

72. The sum of cubes of two numbers is 341 and their sum is 11. Then half of their product is :

రెండు సంఖ్యల ఘనాల మొత్తం 341 మరియు వాటి మొత్తం 11. అపుడు వాటి లబ్ధంలో సగం :

(1) 30 (2) 25 (3) 20 (4) 15

73. The number of digits in the decimal expansion of $4^{16} \times 5^{34}$ is :

$4^{16} \times 5^{34}$ యొక్క దశాంశమాన విస్తరణలో గల అంకెల సంఖ్య :

(1) 33 (2) 34 (3) 35 (4) 36

74. $\frac{5}{8}$th of a number is 18 more than $\frac{2}{5}$th of the number. Then what percent of that number is 20 ?

ఒక సంఖ్య $\frac{2}{5}$వ భాగం కన్నా దాని $\frac{5}{8}$ వ భాగం 18 ఎక్కువగా ఉంది. అపుడు ఆ సంఖ్య యొక్క ఎంత శాతం 20 అవుతుంది ?

(1) 15% (2) 20% (3) 25% (4) 30%

H

75. Two persons A and B stand at a point and one moving east, other moving west as given below. Initially they travelled 2.5 meters each and then turned right. After travelling 4 meters, they turned left and then travelled 5 meters further. Finally they turned left and travelled 8 meters. Now the distance between A and B is :

ఇద్దరు వ్యక్తులు A మరియు B లు ఒకే బిందువు వద్ద నిలబడి, ఈ క్రింది విధముగా ఒకరు తూర్పు వైపునకు, మరొకరు పడమర వైపునకు కదులుతున్నారు. మొదటగా చెరొక 2.5 మీటర్లు కదిలి అప్పుడు కుడివైపునకు తిరిగారు. 4 మీ. కదిలిన తరువాత, ఎడమ వైపునకు తిరిగి మరొక 5 మీటర్లు కదిలారు. చివరిగా ఎడమవైపునకు తిరిగి 8 మీటర్లు ప్రయాణించారు. ఇప్పుడు వారి మధ్య ఉన్న దూరం :

(1) 20 m (2) 21 m (3) 18 m (4) 17 m

---

76. There are four routes from a place P to another place Q and there are three routes from Q to another place R. Then the number of routes from P to R via Q is :

P అనే చోటు నుండి Q అనే చోటుకు నాలుగు దారులున్నాయి మరియు Q నుండి మరొక చోటు R కు మూడు దారులున్నాయి. P నుండి R కు Q గుండా గల మార్గాల సంఖ్య :

(1) 7 (2) 12 (3) 11 (4) 14

---

77. Ten times of a number is 25 more than its square. Then the cube of this number added to itself is :

ఒక సంఖ్యకు పది రెట్లు అనేది దాని వర్గం కన్న 25 ఎక్కువ. అపుడు ఆ సంఖ్య ఘనాన్ని దానికే కలిపితే వచ్చు సంఖ్య :

(1) 131 (2) 222 (3) 68 (4) 130

---

78. Which of the following numbers is **not** a prime ?

1871, 2803, 5307, 3727

క్రింది సంఖ్యలలో ప్రధాన సంఖ్య కానిది ఏది ?

1871, 2803, 5307, 3727

(1) 1871 (2) 2803 (3) 3727 (4) 5307

---

79. Two persons P and Q are standing facing each other at 9 AM on a particular day. The shadow of Q is to his right. If P turns to his left by 90°, the direction he is facing now is :

(1) North (2) South (3) East (4) West

ఉదయం 9 గంటలకు ఇద్దరు వ్యక్తులు P మరియు Q లు ఒకరికొకరు అభిముఖంగా నిల్చున్నారు. Q యొక్క నీడ అతని కుడి వైపునకు పడుతోంది. P ఎడమవైపునకు 90° కోణంతో తిరిగితే, అతనికి అభిముఖంగా ఉన్న దిశ :

(1) ఉత్తరం (2) దక్షిణం (3) తూర్పు (4) పశ్చిమం

---

80. If 50! is a multiple of $3^k$ but not a multiple of $3^{k+1}$, then k=

50! అనేది $3^k$ యొక్క గుణిజం అవుతూ, $3^{k+1}$ యొక్క గుణిజం కాకుండేట్లుగా k విలువ :

(1) 19 (2) 20 (3) 21 (4) 22

81. The product of lengths of sides of a triangle is 105. If each side of the triangle is a prime number, then its area (in sq. units) is :

ఒక త్రిభుజంలోని భుజాల పొడవుల లబ్ధం 105. త్రిభుజం యొక్క ప్రతి భుజం పొడవు ఒక ప్రధాన సంఖ్య అయినచో, దాని వైశాల్యం (చ.యూ.లలో) :

(1) $\frac{15\sqrt{2}}{4}$ (2) $\frac{15\sqrt{3}}{4}$ (3) $\frac{15\sqrt{3}}{2}$ (4) $\frac{15\sqrt{2}}{2}$

82. In the sequence $\frac{4}{21}, \frac{2}{7}, \frac{3}{7}, \frac{2}{3}, 1, \ldots$ $8^{th}$ term is :

$\frac{4}{21}, \frac{2}{7}, \frac{3}{7}, \frac{2}{3}, 1 \ldots$ అనుక్రమంలోని ఎనిమిదవ పదం :

(1) $\frac{62}{21}$ (2) $\frac{45}{21}$ (3) $\frac{81}{21}$ (4) 2

83. The sum of linear factors of $70+11x-3x^2$ is :

$70+11x-3x^2$ అనే బహుపది యొక్క ఏకఘాత కారణాంకాల మొత్తం :

(1) $2x+16$ (2) $2x+17$ (3) $2x+18$ (4) $2x+19$

84. The difference of two numbers is 12 and their product is 364. Then what is the difference of their cubes ?

రెండు సంఖ్యల భేదం 12. వాటి లబ్ధం 364. అపుడు వాటి ఘనాల భేదం ఎంత ?

(1) 14831 (2) 14832 (3) 14833 (4) 14834

85. Among the first 10 terms of the below sequence the term that does not fit into the sequence is :

$-2, -1, 1, 2, 1, -1, -2, -1, 0, 2, \ldots$

(1) $5^{th}$ term (2) $9^{th}$ term (3) $3^{rd}$ term (4) $7^{th}$ term

క్రింది అనుక్రమములోని మొదటి 10 పదములలో, ఆ అనుక్రమంలో సరిపడని పదం :

$-2, -1, 1, 2, 1, -1, -2, -1, 0, 2, \ldots$

(1) 5వ పదం (2) 9వ పదం (3) 3వ పదం (4) 7వ పదం

H

86. If CFKR, FKRU, KRUZ, ____ is the given series, then the correct option which fills the missing term is :

CFKR, FKRU, KRUZ, ____ అనేది దత్త శ్రేణి అయితే, లోపించిన పదాన్ని పూరించే సరి అయిన ఐచ్ఛికం :

(1) RUZC (2) RUZF (3) RUZE (4) RUZG

---

87. If the sum of the roots of $15x^2-8x+1=0$ is $\frac{a}{b}$ (in its reduced form), then $a+b=$

$15x^2-8x+1=0$ యొక్క మూలాల మొత్తం $\frac{a}{b}$ (కనిష్ఠ రూపంలో ఉంది) అయినపుడు, $a+b=$

(1) 20 (2) 21 (3) 22 (4) 23

---

88. The sum of the cubes of the roots of $x^2+5x+2=0$ is :

$x^2+5x+2=0$ యొక్క మూలాల ఘనాల మొత్తం :

(1) $-70$ (2) $-75$ (3) $-95$ (4) $-85$

---

89. In the following figure, length of AE (in cm) is :

క్రింది పటంలో, AE యొక్క పొడవు (సెం.మీ.లలో) :




(1) $\sqrt{55}$ (2) $\sqrt{66}$ (3) $\sqrt{65}$ (4) $\sqrt{67}$

---

614121

90. A trapezium has an area 18 sq. cm. The lengths of parallel sides differ by 2 cm and the distance between parallel sides is 3 cm. Then the larger side among the parallel sides is of length (in cm) :

ఒక సమలంబ చతుర్భుజం యొక్క వైశాల్యం 18 చ.సెం.మీ. దాని సమాంతర భుజాల పొడవుల భేదం 2 సెం.మీ. అవుతూ ఆ సమాంతర భుజాల మధ్య దూరం 3 సెం.మీ. అప్పుడు ఆ సమాంతర భుజాలలోని పెద్దదైన భుజం పొడవు (సెం.మీ.లలో) :

(1) 5 (2) 6 (3) 7 (4) 8

91. 100! ends in how many zeros ?

100! అనేది ఎన్ని సున్నాలతో అంతమవుతుంది ?

(1) 2 (2) 4 (3) 24 (4) 28

92. The number of natural numbers between 1 and 100 that leaves remainder 5 when divided by 6 is :

6 చే భాగిస్తే శేషం 5 గా వచ్చేట్లు 1 నుండి 100 మధ్య గల సహజ సంఖ్యల సంఖ్య :

(1) 15 (2) 18 (3) 17 (4) 16

93. A cylinder's height is double its base radius. If its volume is 269.5 $cm^3$, then its total surface area (in $cm^2$) is :

ఒక స్థూపం యొక్క ఎత్తు దాని భూ వ్యాసార్థానికి రెట్టింపు. దాని ఘన పరిమాణం 269.5 సెం.మీ$^3$ అయితే, దాని సంపూర్ణతల వైశాల్యం (సెం.మీ$^2$లలో) :

(1) 231 (2) 238 (3) 224 (4) 210

94. The number of four digit numbers formed by using the digits 0, 2, 4, 6 with no digit repeated is :

0, 2, 4, 6 అనే అంకెలనుపయోగించి, వాడిన అంకె వాడకుండా ఏర్పరచగల నాలుగు అంకెల సంఖ్యల సంఖ్య :

(1) 18 (2) 16 (3) 14 (4) 12

H

95. V has two sons $S_1$ and $S_2$. Mother of daughter of $S_1$ is daughter-in-law of V. One of the daughters-in-law of wife of V has no daughters and has two sons one of whom married to G. If V has four grand children and wife of $S_2$ is L and if the number of males in the family is not equal to the number of females, then the number of grand daughters of V is :

(1) 1
(2) 2
(3) 3
(4) data is insufficient to answer the question

V కు ఇద్దరు $S_1$, $S_2$ కుమారులు కలరు. $S_1$ యొక్క కూతురు యొక్క తల్లి V కు కోడలు. V యొక్క కోడళ్ళలో ఒకరికి కూతుర్లు లేరు మరియు ఆమె యొక్క ఇద్దరు కుమారులలో ఒకరు G ను వివాహమాడిరి. V కు నల్గురు మనుమలు లేదా మనుమరాండ్రు, $S_2$ యొక్క భార్య L అవడమే కాక ఆ కుటుంబంలో మగవారి సంఖ్య, ఆడవారి సంఖ్యలు సమానం కానిచో V యొక్క మనుమరాండ్ర సంఖ్య :

(1) 1
(2) 2
(3) 3
(4) ప్రశ్నకు సమాధానం కనుగొనుటకు దత్తాంశము సరిపోదు

96. If Y 27 B, Z 29 C, B 33 E, E 39 H, ____ is the given series, then the correct option which fills the missing term is :

